విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 1 ఏప్రిల్, 2025 | 4 పేజీలు

ప్రభుత్వ భూముల్లో ప్రైవేటుఅక్రమ లేఅవుట్‌లని తొలగించాలి

- పముజుల దశరథ రామయ్య

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు రూరల్ మండలంలో, ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని కొందరు అక్రమ లేఅవుట్ వేసి వాటిని అమ్ముకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. అని సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య అన్నారు. మట్టంపాడు గ్రామంలో ఏళ్ల తరబడి, భూవివాదాలు జరుగుతున్న, కోర్టులో కూడా కేసులు నడుస్తున్న భూముల్లో కొందరు లేఔట్ లేసి అమ్ముతున్నారు. ప్రధానంగా మట్టంపాడు గ్రామంలోలేఅవుట్లను ప్రభుత్వ అధికారులు మరోసారి పరిశీలించి,వాటికి అనుమతులు ఇవ్వగలరని కోరుతున్నాం. మాకు ఉన్న సమాచారంతో జిల్లా కలెక్టర్ వారిని కలిసి ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న లేఅవుట్ నిర్వహించిన వాటిని రద్దుపరిచి, ఆయాజమానిపైచర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతాము అధికారుల స్పందన లేనిచోప్రభుత్వ భూముల్లో ఉన్న లేఅవుట్ లపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేస్తున్నాము. ప్రజలు కూడా అన్ని రకాలుగా పరిశీలించి ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు నిర్వహించిన లే అవుట్ లో కనుక్కుంటా అదే రాజరా మాత్రమే స్థలాలు కొనుగోలు చేయగలరని తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో ఆదినారా యణ, చేనేత జిల్లా కార్యదర్శి పముజుల హరి, కండి శివయ్య, పముజల గోపాలయ్య, రామయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాకాణి వద్దకు నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: మాజీ మంత్రి కాకానణి గోవర్ధన్ రెడ్డి ఇంటి వద్దకు పొదలకూరు పోలీసులు వచ్చారు. సీఐ, మరో ముగ్గురు పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు వచ్చారు. రెండు రోజుల నుంచి నెల్లూరులో అందుబాటులో లేని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో కాకాణితో ఫోన్‌లో మాట్లాడేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఉగాది కావడంతో కాకాణి నివాసం వద్ద వైసీపీ నేతలు కార్యకర్తలు లేని వైనం మాజీ మంత్రి కాకాణి కూడా లేకపోవడంతో సాధారణ పరిస్థితి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు రావడంతో ఆ సమాచారాన్ని వైసిపి ముఖ్య నేతలకు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రతినిధులు. కాకాని గోవర్ధన్ రెడ్డి హైదరాబాదులో ఉండాలని విషయం తెలియడంతో సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసానికి చేరుకున్న పొదలకూరు పోలీసులు అక్కడ కూడా వారికి గోవర్ధన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో నోటీసులు వారి ఇంటి గోడకు అంటించి రావడం జరిగిందని తెలిపారు ఏది ఏమైనా కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు అన్ని సిద్ధం చేసిన పోలీసులకు కాకాణి గోవర్ధన్ రెడ్డి అందుబాటులో లేరు.

తోపుడు బండ్లు పంపిణీ చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: గోమతీనగర్ లోని కాంపు కార్యాలయంలో పేదలకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి చిరు వ్యాపారాలకోసం సహాయం కోరిన కార్యకర్తలకి ఆర్థిక చేయూత అందచేసిన పొంగూరు రమాదేవి మాట్లాడూతు ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు.సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో బడుగు ,బలహీన వర్గాలకు చెందిన వారికి మంత్రి నారాయణ ఆర్థిక చేయూత అందిస్తున్నారు.తోపుడు బండ్లు బాడుగకు తీసుకొని వ్యాపారాలు చేసే వారికి మంత్రి నారాయణఅండగా నిలవాలని సంకల్పించారు సొంతనిధులతో విడతలవారీగా తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్నారు ఈ విడతలో 15 మంది పేదలకు బండ్లు పంపిణీ చేయటం జరిగింది. ఎన్నికలు అయిపోయాయి ,గెలిచేసాము అని నారాయణ సార్ అనుకోలేదు. ఎన్నికల్లో శ్రమించిన వారికి అండగా నిలవాలని భావించారు కార్యకర్తలకు ఏడాదికి 10 కోట్లరూపాయల సొంత నిధులు కేటాయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట మీద నిలబడ్డారు. సహాయం కోరిన కార్యకర్తలకు చిరు వ్యాపారాలు చేసుకొనేందుకు విడతల వారీగా ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఈ విడతలో 42మంది కార్యకర్తలకు ఆర్థిక చేయూత అందించటం జరిగింది నెల్లూరు నగర సమగ్రాభివృద్ధికోసం నారాయణసార్ అహర్నిశలు శ్రమిస్తున్నారు అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుకొనేందుకు పరితపిస్తున్నారు అని రమాదేవి అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 3916మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సోమవారం అర్థరాత్రితో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ముగుస్తాయన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట తరువాత యదావిధిగా రబీ సీజన్‌కు సంబంధించిన కొనుగోలు ప్రక్రియ ప్రారంభించ బడుతుందన్నారు. ఈ విషయాన్ని రైతులందరికీ తెలియజేసి ఏ విధమైన అంతరాయం లేకుండా అధికారులు చూడాలని జెసి తెలిపారు.

కార్మిక శాఖను ఆశ్రయించిన పెయింట్ వర్కర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ఒక ఇంటి యజమాని తమ ఇంటి పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా నాపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నాకు న్యాయం చేయాలని పెయింట్ వర్కర్ మద్దాల రాముడు ఏఐటియుసి అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కందుకూరు పట్టణంలోని కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లు ను ఆశ్రయించాడు. మద్దాల రాముడు చెప్పిన వివరాల ప్రకారం లింగసముద్రం మండలంలో బింకం నాగేంద్ర అనే ఇంటి యజమాని తమ ఇంటి పెయింట్ వర్క్ నిమిత్తమై పనిని కుదుర్చుకున్నారని అయితే ఆ ఇంటి యజమాని కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులను ఇవ్వటంలో ఇబ్బందులు పెట్టడంతో పనిని ఆపివేయడం జరిగిందని దాంతో ఆ ఇంటి యజమాని తనకి రావాల్సిన డబ్బులను ఇవ్వకుండా తన ఇంటికి వచ్చి మరి ఇబ్బందులు పెట్టారని ఆయన పేర్కొన్నారు. ఆ ఇంటి యజమాని లింగసముద్రంలోని రాజకీయ నాయకుల అండ దండలతో తనపై లింగసముద్రం పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయాడు. దాంతో ఏఐటియుసి స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ను ఆశ్రయించానని తెలిపారు. ఈ సందర్భంగా స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మద్దాల రాముడు లింగసముద్రంలో చేస్తున్న పని విషయంలో ఇంటి యజమాని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని. ఈ విషయమై కందుకూరులోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు కలిసి సమస్యను వివరించామని అన్నారు. స్పందించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా సహించేది లేదని వారికి న్యాయం జరిగేంత వరకు కార్మిక శాఖ పనిచేస్తుందని ఆయన అన్నారు. మద్దాల రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి, యూనియన్ ప్రధాన కార్యదర్శి కంకణాల బ్రహ్మయ్య, యూనియన్ మాజీ అధ్యక్షులు బిట్ర శీను, మాజీ ప్రధాన కార్యదర్శి రోజాబాబు, యూనియన్ కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల రంజాన్ ప్రార్ధనలు

విశాలాంధ్ర - ముత్తుకూరు: రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం కూడా కొందరు చేయడం జరిగింది. సోమవారం రంజాన్ సందర్భంగా ముత్తుకూరు మండల కేంద్రంలో రంజాన్ పండుగ కొరకు ఈద్గా వద్ద నమాజ్ సౌకర్యాలు కల్పించిన సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డికి ముస్లింలందరు ధన్యవాదములు తెలపటం జరిగిందని ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమములో జాతీయ మైనారిటీ నాయుకులు అబ్దుల్ షాఫివుల్లా, మహబూబ్ బాషా, ఫరీద్ బాబు, షేక్ కాలేషా,సయ్యద్ నవీద్ బాషా, జమీల్, జావీద్, ఫిరోజ్ మిగతా ముస్లిం లు పాల్గొన్నారు.

మాతమ్మ పాల పొంగళ్ళు

విశాలాంధ్ర - కలువాయి: ఉగాది పండగ సందర్భంగా కలువాయి గ్రామంలోని అరుంధతి వాడ నందు వెలసి ఉన్న శ్రీ మాతమ్మ, పోతుల రాజు దేవస్థానం నందు ఈరోజు సాయంత్రం అరుంధతి వాడలో ఉన్న భక్తులందరూ అమ్మ వారికి పాల పొంగల్‌తో నైవేద్యం ఘనంగా నిర్వహించినారు. గత మూడు రోజులగా అమ్మ వారికి చల్ల అన్నం పోయడం కూడా ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కలువాయి: మండలంలోని లలితానగర్ గ్రామ సమీపంలో వడ్లు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు అకస్మాత్తుగా పంది అడ్డు వచ్చింది. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ డ్రైవర్ పారి రవీంద్ర ప్రమాదాన్ని తప్పించుకోవడానికి ట్రాక్టర్ నుంచి దూకాడు.ఈ ఘటనలో ట్రాక్టర్ ట్రక్కు, ఇంజిన్ వేరైపోయాయి.రవీంద్ర తీవ్రంగా గాయపడడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు చేజర్ల మండలం, కొలపనాయుడు పల్లి గ్రామానికి చెందిన వాసికావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నయి.

హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన న్యాయవాదులు

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: నెల్లూరు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కోనగంటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనను న్యాయవాది బహుజన ప్రజా సంఘం అధ్యక్షుడు ఇర్ల వెంకటరమణయ్య కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. గుంజి నరేష్ ఉన్నారు.

మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర రావు

విశాలాంధ్ర - కందుకూరు: కలం కౌంట ర్, పట్టణంలో పెద్ద బజారు నందు ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోణాల శ్రీనివాస చక్రవర్తి వారి తండ్రి చెంచు కిష్టయ్య జ్ఞాపకార్థం బోణాల శ్రీనివాస చక్రవర్తి వారి కుటుంబ సభ్యులు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మంచినీటి చలివేంద్రాన్ని సీఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం ఉదయం ప్రారంభించారు. అక్కడ విచ్చేసిన వారికి సీఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి ని తీర్చడం ఓ మంచి కార్యక్రమమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కళ్ళు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సీఐ కోరారు. శ్రీనివాస చక్రవర్తి కుటుంబ సభ్యులను సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవ రావు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తూరి సుధాకర్, ఆర్యవైశ్య కన్వీనర్ మురారిశెట్టి సుధీర్ కుమార్, ఇస్కాల సురేంద్ర, కంకణాల వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మణ, చేదెళ్ల శ్రీనివాసులు, కోట కిషోర్, కాకుమాని ప్రవీణ్, అనుమాలశెట్టి శ్రీకాంత్, ఇస్కాల శ్రీనివాసులు, కొలపర్తి సురేంద్ర, కనుమర్లపూడి శివరామకృష్ణ, గుర్రం శ్రీనివాసులు, కీర్తి సెల్ శ్రీను సోదరులు, సురేష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

దశ దినఖర్మలో మాజీ శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ దశ దిన ఖర్మ సోమవారం ఒంగోలు లోని సాయి ఐటి ఎ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వై వి సుబ్బారెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: రంజాన్ పర్వదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు కావలి పట్టణం వైకుంఠపురం మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని, ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం. ముస్లిం సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు, అల్లా మీకు శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలి. ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని కావలి నియోజక వర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నాం.. నా గెలుపులో అండగా నిలిచిన కావలి నియోజకవర్గ ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై నిరసన శాంతి ర్యాలీ

విశాలాంధ్ర - కలువాయి: నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమ వారం రోజు కలువాయి మండలంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్లా నిరసన ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల పాస్టర్లు మరియు క్రైస్తవు లు పాల్గొని కరెంట్ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలి యజేశారు.. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆ నంద్ మీడియాతో మాట్లాడుతూ ప్రవీణ్ పగడాలది ముమ్మాటికీ హత్య ఆక్సిడెంట్ కాదు అని తెలిపారు.. కొందరు దుండ గులు అతనిని హత్య చేసి ఇది ప్రమాదవ శాత్తు జరిగినదని ఈ హత్యను యాక్సి డెంట్‌గా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నా రని తెలిపారు.. తక్షణమే ప్రవీణ్ పగడాల మృతిపై న్యాయవిచారణ జరిపి ఎవ రైతే ఈ హత్యకు పాల్పడ్డారో మతోన్మాదులు వారిని పట్టుకుని శిక్షించి న్యాయం జరగా లని కోరుకుంటున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కలువాయి మండలం లోని పాస్టర్లు ఆనంద్, సంపత్ కుమార్, జాన్ భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల, అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తా ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర - కావలి: ముస్లిం సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు సోమవారం స్థానిక ఈద్గా లో జరిగిన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ - ఉల్ - పీతర్ ప్రత్యేక ప్రార్ధనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం ముస్లిం సోదరులను అలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమత ఐకమత్యం సద్భావన సర్వ మానవ సమతకు ప్రతీక రంజాన్ పర్వదినం అని తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులందరూ నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠోర ఉపవాస దీక్షలతో అల్లాహ్ ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం గొప్ప విషయం అన్నారు. అల్లాహ్ రక్షణ కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పేద ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఉన్నదానిలో ఎంతో కొంత సహాయం చేస్తూ సేవా దృక్పధాన్ని చాటుతూ రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ పర్వదినం లో ముస్లిం సోదరుల కుటుంబాలలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వెల్లి విరియాలని అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అందరూ ఐకమత్యంతో కుల మతాలకు అతీతంగా సోదర భావాలతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదేవిధంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, నా ముందు ఉన్న లక్ష్యాలను చేరుకుంటానని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరులందరికీ మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, శీతల పానీయాలను, శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కూటమి నేతలు, తదితరులు ఉన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా

విశాలాంధ్ర - కావలి: కావలి పట్టణ 34వ వార్డ్‌లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డ్ ఇంచార్జ్ మలిశెట్టి విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా 100 కుటుంబాలకు రంజాన్ తోఫా అందచేయడం జరిగింది. పై కార్యక్రమంలో వార్డ్ పార్టీ అధ్యక్షులు సూరిశెట్టి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుందర్ శ్రీనివాస్, పట్నం శివ, సునీత, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సెంటర్ లో వెలసి యున్న శ్రీ రాధా సమేత శ్రీ గోపాలకృష్ణ మం దిరంలో తెలుగు నూతన సంవత్సర సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వాహకులు, శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకి రెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రీ రాధా సమేత శ్రీ గోపాలకృష్ణ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బన్ని పుట్టిన రోజుకు పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసి భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న శ్రీపెనుశిల లక్ష్మీనరసింహా ఆలయ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి ముఖ్య అను చరుడు గంగిశెట్టి బన్ని (నాగ నిత్ కళ్యాణ్) పుట్టిన రోజు సంద ర్భంగా రాపూరు లోని తూర్పు అగర్త కట్టలోని నిరుపేదలైన చల్లాయానుదులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించిన గంగిశెట్టి బన్ని (నాగ నితిన్ కళ్యాణ్) పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

బైక్‌పై వెలుతూ గేదెని ఢీ

- తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - కలువాయి: మండలంలోని తోపుగుంట గ్రామం సమీపంలో చోటుచేసుకున్న ఘటనలో స్వల్ప గాయలతో బయటపడ్డ ఇద్దరు యువకులు, గాయపడ్డ యువకులు కూడారి గణేష్, నూతలపాటి కళ్యాణ్ ఇద్దరిది చీపినాపి ఎస్సి కాలానికి చెందిన వారిగా గుర్తింపు, గాయపడ్డ వారిని, కలువాయి ప్రయివేట్ హాస్పిటల్‌కి తరలించినట్టు సమాచారం.

వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం

- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలోని ఈద్గా నందు జరిగిన ఈద్‌కి నమాజ్‌లో ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం ప్రపంచ హితం కోసం30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి ప్రపంచ దేశాలన్నీ ప్రజల కోసం ప్రార్థనలు చేశాయని తెలిపారు. మయన్మార్ ఇండోనేషియాలో వచ్చిన భూకంపాలు మనం చేసిన పాపాల మూలానేనని అన్నారు. ప్రపంచంలో మతకలహాలు ఎక్కువైపోయాయని, ఒకరి వ్యక్తిగత జీవితాల్లో మరొకరి జోక్యం ఎక్కువైపోయిందని పేర్కొన్నారు. వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుపై చంద్రబాబుతో చర్చిస్తున్నామని, ముస్లిం సమాజంపై ఈగ కూడా వాలకుండా చూసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ముస్లింలను రక్షించుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. వక్ఫ్ బిల్లు యొక్క అమెండ్మెంట్‌లు పూర్తిగా బయటకు రాలేదని, ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరని వెల్లడించారు. చంద్రబాబుతో మరోసారి మాట్లాడి వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలో తీసుకొస్తామని భరోసా కల్పించారు.

ఉగాది పండుగకు మేనమామ ఇంటికి చీరాల ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని అంకభూపాలాపురం గ్రామంలో ఉన్న మేనమామ మాజీ సర్పంచ్ ప్రగడ పుల్లయ్య మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య విశ్వావసునామ సంవత్సరం ఉగాది సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగను కుటుంబ సభ్యులు, బంధువులతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ నరసింహారావు, ప్రగడ మోహన్ కుమార్, చెంచు శ్రీనివాసులు, పంది లక్ష్మీ నారాయణ, కుంబాల అంజయ్య, ప్రగడ నరసింహం, పిన్నిక క్రిష్టయ్య, కొండారెడ్డి, ప్రగడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ దేవి గ్రామోత్సవం

విశాలాంధ్ర - మనుబోలు: ఉగాది పర్వదినంను పురస్కరించుకుని గంగమ్మ తల్లి బ్రహ్మోత్సవం ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ ముందుగా అమ్మవారికి పంచామృత అభిషేకాలను వేదమంత్రాలతో సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తకంగా నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా కొలువు తీర్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ పై కొలువు తీర్చారు. యాదవ సంఘం పెద్దలు ముందుగా ప్రత్యేకంగా సాంప్రదాయపద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో యాదవ సంఘం యువకులు డబ్బు వాయిద్యాల మధ్య వీరతాళ్ళు వేయడం భక్తులను విశేషంగా ఆకర్షించింది. మహిళలు తమ ఎల్ల వద్ద అమ్మవారికి టెంకాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. దేవాలయంలో పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంనకు బొమ్మిరెడ్డి పార్దు రెడ్డి, చైతన్యలు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

అజ్ఞాతంలో కాకాణి

విశాలాంధ్ర - ముత్తుకూరు: వెయ్యి గోడ్లను తిన్న రాబందు ఒక గాలివానకీ నేలకొరిగినట్టు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఆవిరి పాల్పడిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ లోకి వెళ్లడం విచారకర్ణి జనసేన సర్వేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. జనసేన సర్వేపల్లి నియోజకవర్గం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేని రుస్తుం మైన్స్ లో అక్రమంగా మైనింగ్ తరలింపు, పేలుడు పదార్థాలు నీలువ 250 కోట్ల రూపాయల అవినీతి ఆధారాలతో సహా నిరూపణ కావడం ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం ,నాలుగో ముద్దాయిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో కూటమి ప్రభుత్వాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడటం, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నీ వ్యక్తిగత విమర్శలు చేయడం, కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పి అబద్ధపు బూటకపు మాటలు చెప్పడం ప్రతిరోజు మీడియా సమావేశాలు పెట్టి లేని పోనీ కల్లబొల్లి మాటలు మాట్లాడటం చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రస్తుతం పోలీసులు ఎక్కడ అరెస్టు చేస్తారు అన్న ఉద్దేశంతో ఇల్లు వదిలి పరారయ్యాడని సురేష్ నాయుడు తెలిపారు.ఇప్పుడు ఎక్కడ దాక్కున్నావ్ కేసులకు భయపడను అన్న వ్యక్తివి ఎందుకు పారిపోయావు .నువ్వు తప్పు చేశావు కాబట్టే పారిపోయి బెయిల్ కోసం అప్లై చేసుకున్నావు, నిన్ను నీ వైసీపీ నాయకులని కూటమి ప్రభుత్వం మీరు చేసిన అవినీతి అక్రమాలు అన్నిటిని కూడా బయటికి తీసి ప్రతి ఒక్కరి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

పారిశ్రామికంగా కావలి అభివృద్ధి చెందనుంది

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: పారిశ్రామికంగా కావలి అభివృద్ధి చెంబోతుందని దీనితో యువతకు భారీగా ఉపాధి లభించనుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి జరిగిన గంగమ్మ తిరుణాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గంగమ్మను దర్శించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కావలి శరవేగంగా అభివృద్ధి చెందబోతుందని, బ్రహ్మంగారు చెప్పినట్లు కావలి కనక పట్టణం కాబోతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పెద్దపవని రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని ఉత్సవాలకు వేదికగా ఉండే ఈ ప్రాంతంలో మొత్తం సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడం కోసం రూ. 50 లక్షలతో త్వరలో మంజూరు చేసి, రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వినోదాన్ని అందించడం కోసం తిరునాళ్ల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై

కావలిలో క్రైస్తవ సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ కావలి పట్టణంలోని క్రైస్తవ సంఘాలు ఆదివారం పెద్ద ఎత్తున కొవ్వొత్తుల నిరసన ర్యాలీనీ నిర్వహించారు.ఇది హత్యానా లేక ప్రమాదమా అనే విషయాన్ని తేల్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ ఉదయగిరి బ్రిడ్జి కూడలిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ నిరసన కార్యక్రమంలో కావలి పట్టణంలోని వివిధ క్రైస్తవ సంఘాల బాధ్యులు, పాస్టర్లు, మహిళలు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల తమ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ నిరసనకారులు నినాదాలు చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి అని "క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించాలి అంటూ వారు నినదించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి అనేక అనుమానాలకు తావిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిజానిజాలు వెలికితీయాలని తద్వారా క్రైస్తవ సమాజానికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ర్యాలీ అనంతరం నిరసనకారులు కొవ్వొత్తులు వెలిగించి మోకాళ్ళపై పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారు శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు క్రైస్తవ సంఘాల బాధ్యులు, పాస్టర్లు, మహిళలు పెద్దసంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర - అనంతసాగరం: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కితీసుకోవాలని అనంతసాగరం మండల కేంద్రంలో అవాజ్ కమిటీ సోమవారం డిమాండ్ చేసింది. స్థానిక ఈద్గా వద్ద రంజాన్ పండుగ ప్రార్థనల అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలనీ నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ భూములను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పగించడానికి వక్ఫ్ చట్టం అడ్డంగాఉన్నది కావున ప్రస్తుతచట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో రైల్వే తర్వాత అధిక ఆస్తులు ఉన్నది కేవలం వక్ఫ్ బోర్డుకేనని మసీదులకు, మద్రసలకు, ఈద్‌గాలకు, దర్గాలకు ఆస్తులు, భూములను అనేక మంది వక్ఫ్(దానం) ఇచ్చారని వాటిని లాక్కునే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేస్తుందని అన్నారు. కులాలు-మతాలు సామరస్యంతో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హితవుపలికారు. మైనారిటీల మీద జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆవాజ్ కమిటి సభ్యులు అన్వర్ బాషా, స్థానిక మండల అధ్యక్షులు సయ్యద్ ఇఫ్తిఖర్ అహ్మద్, మండల కార్యదర్శి సలీం, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాసిం బాషా,గడ్డం సర్దార్, పలువురు మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలంలో రంజాన్ వేడుకలు అంగరంగ వైభవంగా ముస్లిం సోదరులు నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన మనుబోలులో ఇది కావద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా మండలంలోని కోలనకుదురు, బద్దెవోలు, కాగితాలపూరు, వీరంపల్లి ,మడమనూరు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు జాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి మిత్ర అందజేశారు. గీతిక మసీదుల వద్ద పండుగ వాతావరణం నెలకొంది మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ శోభ అనిపించింది మసీదులను విద్యుత్ దీపాలతో సౌభాగమానంగా అలంకరించారు.

పాపాలను రూపుమాపే పండుగ రంజాన్

విశాలాంధ్ర - అనంతసాగరం: రంజాన్ పండుగ సంబురాలను అనంతసాగరం మండల పరిధిలో ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు పలు గ్రామాల ముస్లిం సోదరులు చేరుకొని సామూహిక ప్రార్థనలు నిష్ఠతో చేసుకున్నారు. అనంతరం స్థానిక మత బోధకులు మాట్లాడుతూ మనం తెలిసితెలియక చేసే పాపాలను రూపుమాపే ప్రత్యేకమైన, అత్యంత ముఖ్యమైన పండుగ రంజాన్ అని కొనియాడుతూ, రంజాన్ నెల ప్రారంభం నుండి ముస్లింలు నెలపాటు కఠినమైన నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారనీ, ఈ మాసంలో చేసే దానధర్మాలకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుందనీ మతపెద్దలు బయాన్‌లో తెలిపారు. ఈద్గా మైదానంలో పిల్లల సందడి హోరెత్తింది. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

2న కలెక్టరేట్ వద్ద నిరసన విజయవంతం చేయండి: ఫ్యాప్టో

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకుపీఆర్సీ, ఐఆర్ బకాయిలు విడుదల తదితర సమస్యల సాధనకై ఆరాల్ ఏప్రిల్ 2బుధవారం సాయంత్రం 3గంటలకు నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరుగునిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫ్యాప్టో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నెల్లూరు జిల్లా చైర్మన్‌కంచర్ల మధుసూదనరావు, సెక్రెటరీ జనరల్ షేక్.జావీద్ లు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం కాబట్టి జిల్లాలోని ఉపాధ్యాయులందరూ వందలాదిగా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం మెడలు వంచాలని వారు కోరారు.

రాపూరు పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ జామ్

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు ఆర్టీసి సెంటర్ నుంచి పాత బస్టాండ్, బజార్ పాత పెంచలకోన రోడ్డులో అంగళ్ళు ముందు, ముందుకు వచ్చి రోడ్డు పైకి రావడంతో పెంచలకోనకు పోయే వాహనాలు, ఆటోలు, ఎదురుగా వాహనలు అటో వచ్చిన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. సంబంధిత అధికారులు, ట్రాపిక్‌కు అంతరాయం కలిగేకుండా అంగళ్ళ హద్దుల్లో నెల పుండె విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పాడె ఇబ్బందులను దృష్టిలో పుంచుకోని అంగళ్ళ వారి హద్దులు దాటి రాకుండా సంబంధిత అధికా రులు,పోలీస్ వారు ట్రాపిక్ కు అంతరాయం కలిగకుండా దుకాణాలు వారి హద్దుల్లో వుండెలా చర్యలు తీసుకోవాలని రాపూరు ప్రజల విజ్ఞప్తి.

నమాజ్ ప్రార్థనలకు హాజరైన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు వీఆర్సి గ్రౌండ్స్ లో4 వేల మంది ముస్లిం సోదర సోదరీమణులతో ప్రారంభం అయిన రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనల కార్యక్రమానికి వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.వైసిపి 42వ డివిజన్ అధ్యక్షులుఅబ్దుల్ ముస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపలువురు ముస్లిం సోదరులు, నాయకులను కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంచంద్రశేఖర్ రెడ్డి ప్రార్థనలకు హాజరైనముస్లిం సోదరులకు శీతల పానీయాలు అందజేశారు. అలాగే నెల్లూరు సంతపేట మస్ జిద్ ఈద్గాలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనల కార్యక్రమానికి హాజరైముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 49వ డివిజన్ ఈద్గా వద్ద రంజాన్ నమాజ్ ప్రార్థనలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయవల్ల నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలతో పాటుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైయస్ జగన్మోహన్ రెడ్డి తరపున ప్రార్థిస్తున్నానని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరు రంజాన్ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులకు చంద్రశేఖర్ రెడ్డి శీతలపానీయాలుఅందజేశారు.

ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డికి అభినందనలు

- నీటి సంఘ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి
- దేశం నేతలు రాయపాటి కిరణ్ కుమార్, మోమిడి ప్రసాద్, మారంరెడ్డి రమణారెడ్డి

విశాలాంధ్ర - మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన గాలి రామకృష్ణారెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం అభినందించారు. మనుబోలు నీటి సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నేత పచ్చిపాల రామిరెడ్డి. జిల్లా కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. మారం రెడ్డి రమణారెడ్డి గురువింద పూడి టిడిపి అధికార ప్రతినిధి మోమిడి ప్రసాద్‌చింతల వెంకటేశ్వర్లు. సోమవారం ఉదయం నేరుగా పిడూరు పాలెం నివాసానికి వెళ్లి రామకృష్ణారెడ్డికి శాలువా కప్పి పూలమాలు వేశారు. నీలాంటి నాయకుడు మనుబోలు మండలంలో ఉండడం మా అదృష్టం అని కొనియాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏఎంసీ చైర్మన్గా గాలి రామకృష్ణారెడ్డిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే గాలి రామకృష్ణారెడ్డి అనేకమంది ఫోన్లో శుభాకాంక్షలు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని మరియు మనుబోలు మండలం రైతులకు అగ్రికల్చర్ మార్కెట్ ద్వారా మరింత సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. మనుబోలు మండలంలో రైతులకు మరింత సేవ చేసే అవకాశం లభించిందని ఈ సందర్భంగా గాలి రామకృష్ణారెడ్డిపార్టీ నేతలకు భరోసా ఇచ్చారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన తమ ఆరాధ్య దైవం. పేదల పాలిట పెన్నిధి, సర్వేపల్లి ముద్దుబిడ్డ,సర్వేపల్లి శాసనసభ్యులు చంద్రమోహన్ రెడ్డికి, గాలి రామకృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన దేశం నేతలు అందరికీ గాలి రామకృష్ణారెడ్డి థాంక్స్ చెప్పారు. అదే సమయంలో మనుబోలుకు కాబోయే సొసైటీ ప్రెసిడెంట్ పొన్నూరు రామకృష్ణయ్య. పిడూరు పాలెం మాజీ నీటి సంఘ అధ్యక్షులు సూరిశెట్టి నాగేశ్వరరావు అక్కడే ఉన్నారు.

దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: శారీరిక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గం సోమవారం నెల్లూరు నగరంలోని ఎంసీయూపీ పాఠశాల దర్గామిట్ట నందు శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు నాగేంద్రబాబులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు (శ్రీ జి కోదండరామయ్య (విద్యా శాఖ) అధ్యక్షులు పడకండ్ల నాగమణి (మున్సిపల్) వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచలయ్య (విద్యా శాఖ)అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.కె రియాజ్(విద్యా శాఖ) ప్రధాన కార్యదర్శి ఎంపీ నరసింహులు (విద్యా శాఖ) అదనపు ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, మృదుల (విద్యాశాఖ), శ్రీనివాసరావు, (జడ్పీ) కోశాధికారి హరి (విద్యాశాఖ) మహిళా కార్యదర్శులు విజయలక్ష్మి (విద్యుత్ శాఖ) సుభద్ర (ఫుడ్) రాధిక (సచివాలయం) ప్రచార కార్యదర్శులు జి.రవి (విద్యా) జె.సురేష్ (విద్యా) లను రాష్ట్ర పరిశీలకులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యల కోసం ఈ కమిటీ పని చేస్తుందని, జిల్లాలో ఉన్నటువంటి దివ్యాంగ ఉద్యోగులందరూ కూడా ఈ సంఘాన్ని బలోపేతం చేసి సమస్యల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి మాసప్రసాద్ సంఘీభావం తెలియజేశారు. కడప జిల్లా ప్రధాన కార్యదర్శి జేమ్స్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమణ జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో శారీరక దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

విశాలాంధ్ర - కలువాయి: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కుని కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది కలువాయిలోని శివ సాయి కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో 155మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఐదు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలు పోటీలలో విద్యార్థులను ఉత్సాహంగా పాల్గొన్నారు, ప్రతి ఉగాదికి భగవద్గీతతో కంఠస్థ పోటీలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. ప్రతిభాగంలో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విద్యాశాఖ అధికారి శేషగిరిరావు విశ్రాంత విద్యాశాఖ అధికారి బాలకృష్ణ రెడ్డి, సంస్కృత ఉపాధ్యాయులు నరసింహారావు, ఎస్ఎస్ఎఫ్ సభ్యులు రాఘవరెడ్డి, వాసవి క్లబ్ సభ్యులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమితి సభ్యులు, ఎస్ఎస్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - రాపూరు: రంజాన్ పండుగ సందర్భంగా రాపూరు మండలంలోని ముస్లిం సోదరులు సోమ వారం స్థానిక మండల కేంద్రంలోని ఈద్గా (ముస్లింల ప్రార్థన మందిరం వద్దకు) పలు గ్రామాల ముస్లిం సోదరులు రాపూరులోని పెద మసీదు వద్దకు చెరుకోని, ప్రార్థనలతో ఈద్గా వద్దకు చెరుకోని సామూహిక ప్రార్థ నలు నిష్టతో చేసుకున్నారు. మత బోధకులు మనం తెలిసితెలియక చేసే పాపాలను రూపుమాపే ప్రత్యేక మైన,అత్యంత ముఖ్యమైన పండుగ రంజాన్ అని రంజాన్ నెల ప్రారం భం నుండి ముస్లింలు నెలపాటు కఠినమైన నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారనీ, ఈ మాసంలో చేసే దానధర్మాలకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుందనీ మత పెద్దలు తెలిపారు. ఈద్గా మైదానంలో పిల్లల సందడి హోరెత్తింది. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుం టూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. నగదు దానం చేశారు.

టపాసు పేలి బాలుడికి గాయాలు

- పరిస్థితి విషమం నెల్లూరుకి తరలింపు

విశాలాంధ్ర - కలువాయి: కలువాయి గిరిజన కాలనీ కి చెందిన మేకల అదెయ్య కు టపాసు పేలి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన లో అదెయ్య తొడలు భాగం బాగా దెబ్బ తిన్నది. గిరిజన కాలనీ లో పోలేరమ్మ కు పొంగల్లు పూజా కార్యక్రమం జరుగుతుంది. ఈ నేపథ్యంలో అదెయ్య టపాసు లు కాల్చాడు. అక్కడే పేలింది. దీనితో తొడలు బాగామంతా తీవ్రంగా దెబ్బతిన్నది. కుటుంబ సభ్యులు కలువాయి లోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్స చేసి 108 వాహనం లో ఆత్మకూరు కు తరలించారు, పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి నెల్లూరు తరలించి నట్లు సమాచారం.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - కలువాయి: మండల కేంద్రంలోని దయానంద వృద్ధుల ఆశ్రమంలో కలువాయి చెందిన సునీల్ కుమార్, సుజాత దంపతుల కుమారుడు హేమంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆర్య దయానంద్ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

అమరావతి బయలుదేరిన ప్రజలు

విశాలాంధ్ర - కలువాయి: పి ఫోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెంకటగిరి నియోజవర్గం నుండి బయలుదేరిన ప్రజలు వెంకటగిరి నియోజవర్గం లైనింగ్ ఆఫీసర్ పార్లపల్లి సునీల్ ఆధ్వర్యంలో సైదాపురం రాపూరు కలువాయ మండలాలలోని ప్రజలు విద్యార్థులు యువత పొదుపు సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిలో ప్రారంభించబోయే పి-ఫోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.